మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి



సమావేశంలో మాట్లాడుతున్న వరమ్మ

జగద్గిరిగుట్ట: మహిళలను కోటీశ్వరులను చేసే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆ పార్టీ నాయకురాలు, మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూంనగర్‌లో డ్వాక్రా గ్రూపు సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కళావతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ సత్యలక్ష్మి, సభ్యులు తిరుపతమ్మ, కవిత, గడ్డమీది కళావతి తదితరులు పాల్గొన్నారు.

బోనాలను ఘనంగా జరుపుకోవాలి



చెక్కు అందజేస్తున్న డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్

జగద్గిరిగుట్ట: ఆషాఢమాస బోనాలను ఘనంగా జరుపుకోవాలని డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ అన్నారు. బోనాల పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్‌లోని 8 డివిజన్‌లలో ఉన్న 154 దేవాలయాలకు రాష్ట్ర దేవాదాయ శాఖ చెక్కులను మంజూరు చేసింది. సదరు చెక్కులను గురువారం జగద్గిరిగుట్టలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, నాయకులు సురేష్‌రెడ్డి, వేణుయాదవ్, మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు ట్రాఫిక్ విధులు



సుభాష్‌నగర్: డంక్రన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు మేడ్చల్ సెవెన్త్ సెషన్స్ కోర్టు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని ఆదేశిస్తూ శిక్ష ఖరారు చేసింది. ఇటీవల జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు డ్రంకన్ డ్రైవ్ నిర్వహించగా మద్యం సేవించి ఐదుగురు వాహనదారులు పట్టుబడ్డారు. వారిని మేడ్చల్ సెవెన్త్ సెషన్స్ కోర్టులో ప్రవేశపెట్టగా రెండు రోజుల పాటు సామాజిక కార్యక్రమంలో భాగంగా ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ విధులు నిర్వహించాలని ఆదేశిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. దీంతో గురువారం ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ వారికి గండిమైసమ్మ చౌరస్తా, ఐడీపీఎల్ చౌరస్తాల్లో విధులు నిర్వహించాలని సూచించారు. దీంతో సదరు వాహనదారులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ట్రాఫిక్ విధుల్లో పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోళ్లు !

మూతలు లేకపోవడంతో పొంచి ఉన్న ప్రమాదం | అలసత్వం వహిస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది

సుభాష్‌నగర్, రాంరెడ్డినగర్, వెంకటాద్రినగర్‌లోని పలు చోట్ల భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోళ్లపై మూతలు లేక ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. మ్యాన్‌హోళ్లపై మూతలు విరిగిపోయి నెల రోజులు గడుస్తున్నా మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. స్థానిక ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసినా పరిష్కారం కావడం లేదు. దీంతో చేసేదేమీ లేక కాలనీ ప్రజలు మ్యాన్‌హోళ్లలో కర్రలు, చెట్ల కొమ్మలను ఏర్పాటు చేసుకున్నారు. – జీడిమెట్ల

ప్రమాదం జరిగితే బాధ్యులెవరు?

ప్రధానరోడ్లు కావడంతో ప్రజలు రోడ్లపై తిరుగాడుతుంటారు చిన్నపిల్లలు పాఠశాలలకు వెళ్తుంటారు. వర్షంపడినప్పుడు చూసుకోకుండా ఎవరైనా చిన్నారులు మ్యాన్‌హోల్‌లో పడిపోతే బాధ్యులెవరని పలువురు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఇలాంటి ఘటనలు నగరంలో చోటు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. అయినప్పటికీ అధికారులకు కనువిప్పు కలగపోవటం వారి అలసత్వానికి నిదర్శనం. ఇప్పటికైనా అధికారులు మ్యాన్‌హోళ్లపై మూతలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



రాంరెడ్డినగర్‌లోని ప్రధాన రోడ్డులో..



సుభాష్‌నగర్ 40ఫీట్ల రోడ్డులో..

డ్రైనేజీలోకే చెత్తాచెదారాలు

వర్షం పడిన ప్రతిసారి వర్షపునీటితో పాటు రోడ్లపై ఉన్న చెత్తాచెదారాలు వర్షపు నీటితో పాటు భూగర్భ డ్రైనేజీలో చేరుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు చేరడంతో ఔట్‌ఫ్లో ఆగిపోయి లైన్‌లు బ్లాక్ అవుతున్నాయి దీంతో మురుగునీరు అనేక ప్రాంతాల్లో పైకి ఉబికి వస్తుంది. మున్సిపల్ అధికారులు త్వరిగతిన మ్యాన్‌హోళ్లపై మూతు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



వెంకటాద్రినగర్‌లో..

ఏటీఎంల వద్ద భద్రతేది?

- సెక్యూరిటీని నియమించడంలో బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం
- పోలీసులకు తలనొప్పిగా మారుతున్న కేసులు
- జీడిమెట్ల పీఎస్ పరిధిలో తాజాగా రూ.34.70 లక్షల చోరీ
- చోరీ కేసులో ముందుగానే సీసీ ఫుటేజీ వైర్లను కత్తిరించిన దొంగ

జీడిమెట్ల: దొంగల చేతికి తాళం ఇచ్చినట్లుగా ఉంది ప్రస్తుతం ఏటీఎం వద్ద పరిస్థితి. లక్షల రూపాయలను ఏటీఎంలలో ఉంచే బ్యాంకు అధికారులు కనీసం కాపలాగా ఓ సెక్యూరిటీ గార్డును నియమించడం లేదు. దీంతో దొంగలు దొరికిందే అదునుగా ఏటీఎంలో చొరబడి డబ్బులు ఎత్తుకెళ్తున్నారు. ఏటీఎంల వద్ద తప్పనిసరిగా సెక్యూరిటీ గార్డును నియమించుకోవాలని పోలీసులు చెప్తున్నా బ్యాంకు అధికారులు మాత్రం పెడచెవిన పెడుతున్నారు. తాజాగా జీడిమెట్ల పీఎస్ పరిధి మార్కాండేయనగర్‌లోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఏటీఎంలో దొంగలు గ్యాస్ కట్టర్‌తో ఏటీఎంను కత్తిరించి అందులో ఉన్న రూ.34లక్షల 70వేల రూపాయలు చోరీ చేశారు. పెద్దమొత్తంలో డబ్బు దొంగలు కొల్లగొట్టడంతో ఇది కాస్తా పోలీసులకు సవాల్‌గా మారింది.

సీసీ వైర్లను కత్తిరించి..

చోరీ ఘటనలో ముందుకు ఒకరు లోపలికి రావడంతోనే మొదట సీసీ కెమెరా వైర్లను కత్తిరించాడు. దొంగతనంలో ముగ్గురు వ్యక్తులు పాల్గొన్నట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చినప్పటికీ సీసీ కెమెరాల్లో మాత్రం మొదట వచ్చి వైర్లను కట్ చేసిన వ్యక్తి మాత్రమే రికార్డులో ఉన్నాడు. మిగతా దొంగలు కెమెరాల రికార్డులో రాకుండా జాగ్రత్త పడ్డారు. ఇప్పటికైనా ఏటీఎంల వద్ద బ్యాంకు అధికారులు సెక్యూరిటీ గార్డు నియమించుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. తాజాగా జీడిమెట్ల పీఎస్ పరిధిలో జరిగిన ఏటీఎం చోరీ కేసులో పోలీసులు అనుమానితుల్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.



నేరాల నియంత్రణలో కెమెరాలు కీలకం

బాలానగర్ ఏసీపీ నరేష్‌రెడ్డి

రంగారెడ్డినగర్: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని బాలానగర్ ఏసీపీ నరేష్‌రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డినగర్‌లోని హనుమాన్ దేవాలయంలో 8 సీసీ కెమెరాలను ఇన్‌స్పెక్టర్ నరసింహ రాజుతో కలిసి ప్రారంభించారు. అనంతరం కాలనీవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నివాస ప్రాంతాలు, వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని, నేరాలను కచ్చితత్వంతో నిర్ధారించేందుకు ఎంతగానో దోహదపడుతాయని తెలిపారు. ప్రజలు అనుమానిత వ్యక్తుల సమాచారం పోలీసులకు అందజేయాలని కోరారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మామిడాల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ సరళ, దేవాలయ కమిటీ చైర్మన్ బాలరాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉమేందర్, సంతోష్ కుమార్, మోతె శ్రీనివాస్, వేణు, దేవేందర్, శ్రీశైలం, సందీప్ పాటిల్, బిహారీ రాజు, బోయిని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఏసీపీ నరేష్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ నరసింహ రాజు

మౌలిక వసతుల కల్పనకు కృషి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి

దుండిగల్: మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు తన పూర్తి సహాయ సహకారాలను అందిస్తానని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట కేవీఆర్ వ్యాలీ వాసులు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో గురువారం ఆయన కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను వివరించగా.. వెంటనే అధికారులతో మాట్లాడి నూతనంగా డ్రైనేజీ పైపులైన్ వ్యవస్థను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నిజాంపేట మున్సిపల్ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవంరెడ్డి, పద్మారావు, మనోజ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజేష్, రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హరి వర్ధన్ రావు, సుజిత్, పవన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



పర్యటిస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి తదితరులు

పేకాడుతున్న 8 మంది రిమాండ్

కుత్బుల్లాపూర్: పేకాడుతూ 8 మంది పట్టుబడ్డ ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. కొంపల్లి ఎన్‌సీఎల్ కాలనీలో బుధవారం సాయంత్రం పేకాడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. సాయంత్రం 6 గంటల ప్రాంతంలో దాడులు నిర్వహించారు. పేకాడుతున్న 8 మంది నుంచి రూ.9830 నగదు, 8 మొబైల్ ఫోన్లు, ఐదు ప్లేయింగ్ సెట్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

భక్తుల కిటకిట.. వివిధ పూజలు

కుత్బుల్లాపూర్: గురు పౌర్ణమి వేడుకలను గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. నిజాంపేట్, బాచుపల్లి, జగద్గిరిగుట్ట, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, చింతల్, కొంపల్లి, దుండిగల్ ప్రాంతాల్లోని అమ్మవార్ల ఆలయాలు, దత్తాత్రేయ, సాయిబాబా ఆలయాలకు భక్తులు పోటెత్తారు.. పలు పాఠశాలల్లో వ్యాస మహర్షి చిత్రపటాలకు పూజలు చేశారు. విద్యార్థులు వ్యాస మహర్షి వేషధారణలో సందడి చేశారు.



దూలపల్లి సాయిబాబా ఆలయంలో నిర్వహించిన పూజలో పాల్గొన్న భక్తులు



జగద్గిరిగుట్ట మణికేశ్వరి ఆలయ పూజలో ఎంపీ ఈటల రాజేందర్



నిజాంపేట్ సాయిబాబా ఆలయంలో .. కొలన్ శ్రీనివాస్‌రెడ్డి



జీడిమెట్ల డివిజన్‌లో అన్నదానంలో బీజేపీ జిల్లా కార్యదర్శి భరతసింహారెడ్డి



బాచుపల్లిలో.. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి రిమాండ్

1.10 కిలోల గంజాయి స్వాధీనం

కుత్బుల్లాపూర్: గంజాయి విక్రయాలు చేపడుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. గంజాయి విక్రయాలపై సమాచారం అందుకున్న పోలీసులు గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో గుండ్లపోచంపల్లిలోని ఎల్జీ విస్టా కాలనీలో తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న బీహార్‌కు చెదిన పీయూష్ కుమార్(38)ను అదుపులోకి తీసుకుని 1.10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని పలు కళాశాల వద్ద గంజాయిని విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం




కేవీఎస్ఎన్ రాజు(ఫైల్)

కుత్బుల్లాపూర్: మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి అదృశ్యమైన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. దూలపల్లికి చెందిన కేవీఎస్ఎన్ రాజు (55) ఈ నెల బుధవారం ఉదయం 9 గంటలకు ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు చుట్టు పక్కల, బంధువుల ఇళ్లల్లో వాకబు చేసినా ఫలితం లేకపోయింది. అతనికి మతిస్థిమితం సరిగా లేదని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కేవీఎస్ఎన్ రాజు ఆచూకీ తెలిస్తే 8125580148కు ఫోన్ చేయాలని పోలీసులు తెలిపారు.

విగ్రహాల ధ్వంసం.. నిరసన

సుభాష్‌నగర్: గాజులరామారం డివిజన్ కైసర్‌నగర్‌లోని మార్కండేయ ఆలయంలో నంది, వినాయక విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై గురువారం బీజేపీ, హిందూ వాహిని, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కైసర్ నగర్ హనుమాన్ ఆలయం నుంచి శివాలయం వరకు హిందువాహిని ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. విషయం తెలుసుకున్న మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి ఘటనా స్థలాన్ని చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో రాంజీ, హరి, శ్యామ్, ప్రతాప్, శేషు, వినోద్, జగదీశ్, గిరి వర్ధన్, శేఖర్ పాల్గొన్నారు.



నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిజాంపేట్: మయూరి నగర్ సబ్‌స్టేషన్, కేపీహెచ్‌బీ సబ్ స్టేషన్, హెచ్ఎంటీ హిల్స్ సబ్‌స్టేషన్‌ల పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

మయూరి నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

11కేవీ గోకరాజు రంగరాజు ఫీడర్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గోకరాజు కళాశాల రోడ్డు, ఆర్‌ఎల్ నగర్, విజ్ఞాన్ కళాశాల ప్రాంతాలు. 11కేవీ ప్రశాంత్ నగర్ ఫీడర్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వృద్ధాశ్రమం, వెంకట్‌రాయ్ నగర్, బాలాజీ ఎన్‌క్లేవ్, సిరి ఎన్‌క్లేవ్, ఇందరిమ్మ ఫేజ్ 1,2, ఆర్ నగర్ రహదారి ప్రాంతాలు. 11కేవీలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆర్క్ టవర్స్, ఎస్‌బీఐ బ్యాంక్ బ్యాక్ రోడ్డు, మయూరి నగర్, వృద్ధాశ్రమం ప్రాంతాలు.

కేపీహెచ్‌బీ సబ్ స్టేషన్ పరిధిలో..

11కేవీ హైదర్‌నగర్ ఫీడర్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు హైదర్‌నగర్ గ్రామం, నిజాంపేట్ ప్రధాన రహదారి ప్రాంతాలు.

హెచ్ఎంటీ హిల్స్ సబ్‌స్టేషన్ పరిధిలో..

11కేవీ బృందావన్ కాలనీ ఫీడర్‌లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సద్గురు అపార్ట్‌మెంట్స్, కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ప్రాంతం, బృందావన్ కాలనీ, హైదర్‌నగర్, మయూరి నగర్ భాగం, వృద్ధాశ్రమం, మయూరి నగర్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

కుత్బుల్లాపూర్: ఫీడర్ లైన్ల నిర్వహణ నేపథ్యంలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని పేట్‌బషీరాబాద్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ బాలాజీ హాస్పిటల్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హైటెన్షన్ రోడ్డు, కాస్ హోటల్ ఏరియా, అంగడిపేట్, సెరేన్ ఎవెన్యూ గేట్ నెంబరు 1, 2, 3, బాబాయ్ హోటల్, 11కేవీ సన్మాన్ బెల్మార్ ఫీడర్ పరిధిలో ఉడ్స్ కాలనీ, సన్మాన్ విల్లాస్, వైష్ణవి మిడోవ్స్, ఏఎస్ఆర్ లైఫ్ స్పేస్, సయ్యద్‌నగర్, యాదిరెడ్డిబండ తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

కుత్బుల్లాపూర్: విద్యుత్ ఫీడర్ల నిర్వహణ, చెట్ల కొమ్మల తొలగింపు నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని కొంపల్లి సెక్షన్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఎన్‌సీఎల్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విజయశాంతి విల్లాస్, ఎన్‌సీఎల్ నోబెల్ ఎన్‌క్లేవ్, సువెల్లా సుకేతన్ విల్లాస్, సినీ ప్లానెట్ రోడ్డు, కేవీఆర్ గార్డెన్ రోడ్డు, శివారెడ్డి గోదాములు, మల్లికార్జున్ గోదాములు, 11కేవీ విఘ్నేశ్వర ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రుద్ర అపార్ట్‌మెంట్స్, దుర్గా హోటల్ లేన్, మోడీ అపార్ట్‌మెంట్స్ 1, 2, ఎమ్మెల్యే మల్లారెడ్డి గృహం సమీపంలో, శివశివానీ స్కూల్, ప్రజెయ్ అపార్ట్‌మెంట్స్, వెన్‌సాయి అపార్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

చింతల్: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు బోయినపల్లి ఏడీఈ శ్రీకాంత్ ఓ ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ బోయిన్‌పల్లి సబ్‌స్టేషన్ పైప్‌లైన్ రోడ్డు ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శోభన, బాలానగర్ రైల్వే ట్రాక్, బాలానగర్ మెయిన్ రోడ్డు, వెజిటేబుల్ మార్కెట్, శోభన కాలనీ రోడ్డు నంబర్ 3, శోభన కాలనీ రోడ్డు నంబర్ 4, న్యూ బోయిన్‌పల్లి సబ్‌స్టేషన్, రాజీవ్ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సాయినగర్, వినాయకనగర్, రాజీవ్ కాలనీ, లయన్స్ క్లబ్ ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని తెలిపారు.

సుభాష్‌నగర్: ట్రీ కటింగ్, ఫీడర్ల మరమ్మతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అవాంతరాలు తలెత్తనున్నాయని గాజులరామారం సబ్‌స్టేషన్ ఏఈ చైతన్యభార్గవ్ తెలిపారు. 11కేవీ క్రషర్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గాజులరామారం గ్రామం, శివసాయి హిల్స్, ఓక్షిత హిల్ వ్యూ, దేవేందర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం ప్రాంతం, బతుకమ్మబండ, నర్సింహ బస్తీ, పోచమ్మ బస్తీ, జేఎన్ఎన్‌యూఆర్ఎం, కేవీఎస్ ఫంక్షన్ హాలు రోడ్డు, 11కేవీ 2బీహెచ్‌కే కైసర్‌నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 6 గంటల వరకు ఏరో నగర్, కైసర్‌నగర్, లాల్‌సాబ్‌గూడ, సాబేర్‌నగర్, వీనస్‌రాక్ హైట్స్, కట్ట మైసమ్మబస్తీ, 2బీహెచ్‌కే దేవేందర్‌నగర్ ప్రాంతాల్లో సరఫరా ఉండదని ఏఈ పేర్కొన్నారు.

జగద్గిరిగుట్ట: చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా జగద్గిరిగుట్ట సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు బీరప్పనగర్, దేవమ్మ బస్తి, సంజయ్‌పూరి, మధ్యాహ్నం 2 గంటల నుంచి జగద్గిరిగుట్ట, బీరప్పనగర్, అంజయ్యనగర్, మైసమ్మనగర్, సోమయ్యనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.